

# మహిళాశక్తి మహానాడు విజయవంతం

• తిరుపతిలో మహానాడులో పుష్పావతియాదవ్

**తిరుపతి, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయంగానేగాక అన్ని రంగాల్లోనూ తెలుగు దేశం పార్టీ మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలుచేయడంపై మహిళాశక్తి మహానాడు విజయవంతమైనట్లేనని రాష్ట్ర కార్యదర్శి వి.పుష్పావతి యాదవ్ అన్నారు. మహానాడు వర్చువల్‌లో భాగంగా తిరుపతిలోని 11వ క్లస్టర్‌లో ఇన్‌ఛార్జి పుష్పావతి యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త నిరంతరం శ్రమించాలని ఆమె పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల పక్షానే నిలబడుతుందని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని గడపగడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందన్నారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, నారా లోకేష్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంతో పార్టీ మరింత ముందుకు వెళ్లాలని, భవిష్యత్తులో నూతన విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి పుష్పవతి యాదవ్, వనబాకలక్ష్మి, సుగుణమ్మ, పర్యవేక్షకురాలు పర్వీన్ తాజ్, సంతోష్ కుమార్, యూనిట్ ఇన్‌చార్జ్ సందీప్, విశ్వనాథం, ధర్మా రెడ్డి, మురుగ, రాధిక, బాలాజీ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి మహానాడును వీక్షించారు.



టిడిపి మహానాడు సందర్భంగా మహిళా నేతలతో మంత్రి లోకేష్



మహానాడు వేదికపై టిడిపి అధినేత చంద్రబాబుతో మంత్రులు లోకేష్, నిమ్మల, అచ్చెన్నాయుడు, కాల్వ

# గొడ్డలి పార్టీకి టిడిపి ఎదురొడ్డి నిలిచింది

• టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి అజేయమైన శక్తిగా నిలిచిందని ఆ పార్టీ ~తీయ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి స్పష్టం చేసారు. మహానాడులో ఆమె కార్యదర్శి నివేదికను సమర్పించారు. ఆమె మాట్లాడుతూ కూటమిగా ఎన్నికలకు వెళ్లి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం అన్నారు. అణిచివేసే ప్రయత్నం చేస్తే తెలుగుదేశం పార్టీలో యోధులు పుట్టుకొస్తారని గొడ్డలి పార్టీకి అర్థమై ఉంటుందన్నారు. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దామన్నారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై పోరాడదామన్నారు. అండమాన్‌లో టిడిపి జెండా రెపరెపలాడుతోంద న్నారు. జాతీయ భావాలతో తెలుగుదేశం పార్టీ వ్యవహరించిందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం2.0 పథకాలు సక్సెస్ అయ్యాయన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమానికి కూటమి కృషి చేస్తోందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి లోనూ కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. ఉద్యోగాల కల్పనకు నారా లోకేష్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు వేస్తున్నా మన్నారు. భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గొడ్డలి పార్టీకి లోకేష్ తన పాద యాత్రలో ట్రైలర్ చూపించారు... ఆ తర్వాత ఎన్నికల్లో ప్రజలు సినిమా చూపించారన్నారు. ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తిప్పికొట్టాలన్నారు. రాజకీయ ప్రత్యర్థి జిత్తుల మారి నక్క.. కార్యకర్తల డేగ కన్నుతో నిఘా పెట్టాలి, నిత్యం అప్రమత్తంగా ఉండాలని బైరెడ్డి శబరి సూచించారు.

# తెలుగు తమ్ముళ్లలో నూతన జోష్

• జై టిడిపి నినాదాలతో హోరెత్తిన సింహపురి

**నెల్లూరు, మే 27, ప్రభాతవార్త-వైద్యం:** చరిత్రలో నిలిచిపోయేలా నెల్లూరులో మహానాడు నిర్వహించాలని భావించామని, పశ్చిమాసిలో యుద్ధం వల్ల ఇంధన పొదుపులో భాగంగా ప్రధాని మోడీ పిలుపుతో టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరులో నిర్వహించాల్సిన మహానాడును రద్దు చేశారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. వర్చువల్ మహానాడు నిర్వహించాలని అసాధారణ నిర్ణయం తీసుకున్నాం న్నారు. రికార్డు స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా 1875 క్లస్టర్లలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడుకు విశేష స్పందన వచ్చిందన్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశంతో నెల్లూరులోని 14 క్లస్టర్లలో వర్చువల్ మహానాడును పండుగలా నిర్వహించారు. మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పార్టీ అబ్జర్వర్ గురవా రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,



ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహానాడులో చర్చించాల్సిన అంశాలపై క్లస్టర్ పరిధిలోని నేతలు, కార్యకర్తలకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణం అవసరం

• పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్

**సచివాలయం, మే 27 ప్రభాతవార్త:** తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అయితే ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ఐటి, ఉన్నత విద్యారంగాల అభివృద్ధి ద్వారా యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమే అని షరీఫ్ తెలిపారు. బుధవారం మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పై విధంగా తెలిపారు. “సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ప్రజల మధ్య పనిచేస్తున్న నాయకుడు నారా లోకేష్. కార్యకర్తలే పార్టీకి అధినేత అనే భావనను ఆచరణలో చూపిస్తూ, ప్రతి కార్యకర్తకు గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించే ప్రజాస్వామ్య వ్యవస్థ టిడిపిలోనే ఉంది. 1985లోనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కంప్యూటరీకరణ చేసి సాంకేతికతను రాజకీయ వ్యవస్థలో ప్రవేశపెట్టిన దూరదృష్టి నాయకులు చంద్రబాబు నాయుడు. దేశంలోని ఏ ఇతర ప్రాంతీయ పార్టీకి లేనంత భారీ సభ్యత్వ బలం తెలుగుదేశం పార్టీకి ఉంది. విద్యావంతులు,నిపుణులు, సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారికి రాజకీయంగా ఎదిగే అవకాశాలు కల్పించిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ. నాడు ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదులపై, నేడు చంద్రబాబు నాయుడు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత ఆధునికంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నారు. పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయాన్ని పొలిట్‌బ్యూరో, జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీలో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు“ అని షరీఫ్ కొనియాడారు.



# 'ఆత్మకూరు' పసుపు మయం

• మంత్రి “ఆనం” సారధ్యంలో కదంతొక్కిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**ఆత్మకూరు (నెల్లూరు), మే 27 ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజక వర్గంలో అన్ని క్లస్టర్ శ్రేణులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహానాడు వేడుకలు బుధవారం ఆత్మకూరులోని శ్రీధర్ గార్డెన్స్‌లో ఘనంగా ప్రారంభించారు. మొదటగా ఆనం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి మహానాడు వేదికకు చేరుకొని పార్టీ శ్రేణులతో కలసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి నెల్లూరు ఎంపి వేమిరెడ్డి, ఆనం కుమార్తె ఆనం కైవల్యారెడ్డిలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 45సంవత్సరాల క్రితం సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా చెలామణి అవుతున్న నందమూరి తారక రామారావు మన రాష్ట్రంలో ఉన్న అనిశ్చిత పరిస్థితుల దృష్ట్యా తెలుగుదేశంపార్టీని స్థాపించి అశేష ప్రజాధరణతో 9నెలలకే అధికారం చేపట్టారన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకోసం చంద్రబాబు బాధ్యతలు చేపట్టారన్నారు. ఆయన పార్టీని సమర్థవంతంగా నిర్వహిస్తూనే నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేడు విభజన ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ప్రజలకు సమర్ధ పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కొనసాగిస్తున్నారన్నారు. తెలుగుదేశం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్‌బాబు పార్టీ పటిష్టతకు, కార్యకర్తల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి, పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు మహానాడు మంచి వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్ర సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం చేస్తున్న కృషిని, తెలుగుదేశంలో ఎన్‌టిఆర్ ఏర్పాటు చేసినఅంశాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, తాళ్ళూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, కంచర్ల మాధవి, కటారి రమణయ్య, తుమ్మల చంద్రారెడ్డి, తోడేటి వెంకటయ్య, కేతా విజయభాస్కర్‌రెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా వేణుగోపాల్‌రెడ్డి, పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, రెండు క్లస్టర్లలోని మండల, పట్టణ, గ్రామ, క్లస్టర్, యూనిట్ స్థాయి టిడిపి ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



### నిండిన కంపార్టుమెంట్లు... కొండంతా జనం

**తిరుమల, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగుస్తుండటంతో తమ మొక్కులు తీర్చుకునేందుకు పిల్లలతో కలిసి పెద్ద ఎత్తున తిరుమలకు భక్తులు చేరుకుంటున్నారు. వేసవి సెలవులతో సాధారణ రోజుల్లోనూ తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. బుధవారం ఉదయానికి తిరుమలలో భక్తుల రద్దీ మునుపెన్నడూ లేనివిధంగా కొనసాగుతోంది. శ్రీవారి దర్శనార్థందేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో ఏడుకొండలు జనసందోహంగా మారాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ కాంప్లెక్స్ వెలుపల కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఎలాంటి దర్శనం టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం (శీఘ్రదర్శనం కానిది) లభించడానికి సుమారు 24 గంటల సమయం పడుతోంది. ఓవైపు ఎండలు, మరోవైపు చిరుజల్లులు కురుస్తుండటంతో క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి అధికారులు సేవలందిస్తున్నారు. చూసుకుంటున్నారు. అధికారులు నిరంతరాయంగా మంచి నీరు, పాలు, మజ్జిగ, అన్నప్రసాదాల పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు స్వామివారిని 89,403 మంది భక్తులు దర్శించుకోగా, హుండీ కానుకల ద్వారా 4 కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. భక్తుల రద్దీ రానున్న శుక్ర, శని, ఆదివారాల్లో మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు మరిన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# గరుడునిపై గోవిందరాజులు

• ఉదయం మోహినీ రూపంలో మురిపం

**తిరుమల, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి స్వామివారు ఎంతో ఇష్టమైన ప్రియభక్తుడు గరుడ్మంతునిపై విహరించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామి వారిని గరుడవాహనంపై వేంచేపుచేశారు. అక్కడ ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారికి కర్పూరహారతులిచ్చి గరుడ వాహనాన్ని మాఢవీధుల్లో ఊరేగించారు. భక్తులు అడుగడుగునా గోవిందనామస్మరణలతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం గోవిందరాజ స్వామి పల్లకిపై మోహినీ అవతారంలో విహరించి భక్తులను కటాక్షి ంచారు. చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ పల్లకీ ఉత్సవం భక్తి పారవశ్యంతో సాగింది. గోవింద నామస్మరణలతో మారుమోగిన మాడవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఇఒ వి.ఆర్. శాంతి, ఎఇఒ ఏబీ నారాయణ చౌదరి, ఏవిఎస్ఒ ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, రంజిత్,



# శ్రీవారికి అజ్ఞాతభక్తుడు భారీ విరాళం



**తిరుమల, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి ముందుకు వస్తున్నారు ఇందులో భాగంగా బుధవారం ఉదయం మైసూరుకు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు రూ.1.10 కోట్లు విలువైన ఐదు బంగారు పతకాలను విరాళంగా అందించారు. అలాగే తమిళనాడు చెన్నైకు చెందిన గోపాలకృష్ణ, పురుషోత్తం దాతలు వేంకటేశ్వర స్వామికి సుమారు నాలుగున్నర కేజీల బరువు గల వెండి నక్షత్ర హారతులను విరాళంగా అందించారు. ఆలయంలోపల రంగ నాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు నక్షత్ర హారతులు అందజేశారు.

# గోవిందరాజస్వామికి శ్రీవారి అమూల్య నగల కానుక



• రూ.71 లక్షల దివ్యాభరణాలు అందజేత

**తిరుమల, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి జరిగిన గరుడసేవ మహోత్సవం అపూర్వ ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. ఈ గరుడసేవకు తిరుమల వేంకటేశ్వరస్వామి తరఫున తన అన్నగారైన గోవిందరాజస్వామికి సుమారు 71 లక్షల రూపాయలు విలువైన నాలుగు దివ్య ఆభరణాలను టిటిడి భక్తి పూర్వకంగా సమర్పించింది. ఈ దివ్య కానుకల్లో సాధారణ రాళ్లు కలిగిన బంగారు గుండు పతకం, ఒక జత సాధారణ రాళ్ల గల బంగారు పతకాలు, బంగారు కాసుల మాల ఉన్నాయి. ఈ అమూల్య ఆభరణాలతో అలంకరింపబడిన గోవిందరాజస్వామి గరుడ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. తిరుపతిలోని గోవిందరాజుని ఆలయానికి ఎదురు ఆంజనేయస్వామి ఆలయం నుండి శ్రీవారి ఆభరణాలను తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు, వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య వేడుకగా ఊరేగింపుగా ఆలయానికి తీసుకు వచ్చారు. అంతకుముందు తిరుమల నుండి అలిపిరి, కోమలమ్మ సత్రం మీదుగా బంగారు నగలు ఊరేగింపుగా ఎదురు ఆంజనేయస్వామి ఆలయానికి తీసుకువచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం గోవిందరాజస్వామి ఆలయానికి తీసుకువచ్చి ఆలయ అధికారులకు అప్పగించారు. ఇదే సందర్భంగా స్వామివారికి నూతన ఆభరణాలు అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ వి.ఆర్. శాంతి, ఎఇఒ ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, రంజిత్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు
సంఖ్య : 01/2026-27 తేది: 25.05.2026
విషయం: చిత్తూరు జిల్లా, నీటిపారుదల విభాగము, చిత్తూరు క్రింద వచ్చు నగరి ఉప-విభాగము యందు ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ క్రింద 4 పనులు చేయుట గురించి. అంచనాల విలువ: రూ.13.83 లక్షలు. టెండరు స్వీకరించుటకు ఆఖరు తేది: 08.06.2026, సా.5.00గం.లలోపు. మిగతా వివరములకు www.apeprocurement.gov.in ను చూడవలెను. ఫోన్ నెం: 9440903583.
సం/-. కార్యనిర్వాహక సాంకేతిక నిపుణులు, జలవనరుల శాఖ విభాగము, చిత్తూరు.
DIPR.NO. 20465/CL/ADVT/1/1/2022-23 తేది: 27.05.2026

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No: 22/2026-2027/SE(WS)/EE-II(WS) Dt: 26-05-2026
Number of works = 1 Value of work Rs.62.81 Lakhs
Downloading starting Date: 27-05-2026, Tender Closing Date: 10-06-2026.
Further Details at http://tender.apeprocurement.gov.in
O/o EE(WS) Cell No.9912255228
Sd/- Commissioner, GVMC

రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల యొక్క దృష్టి కొరకు ఎగ్జిట్ ఆఫర్
స్కూటర్స్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ) కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్: L25111UP1972GOI003599
రిజిస్టర్డ్ ఆఫీస్: 3/481, 1వ అంతస్తు, వికల్ప్ ఖండ్, గోమ్తీ నగర్,
లక్నో, ఉత్తర్‌ప్రదేశ్, ఇండియా-226010, టెలిఫోన్ నం.0522-3119593
వెబ్‌సైట్: www.scootersindialimited.com, ఇ-మెయిల్ ఐడి: csscootersindia@gmail.com
ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్-PA") BSE లిమిటెడ్ ("BSE") నుండి స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") యొక్క స్వచ్ఛంద డీలిస్టింగ్‌కు సంబంధించి ఆగస్టు 17, 2024న చేయబడిన ముందు ప్రకటనకు కొనసాగింపుగా జారీ చేయబడుతోంది. మిగిలివున్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు ("రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు") ఇవ్వబడే ఎగ్జిట్ ఆఫర్ గురించి తెలియచేయటం, డీలిస్టింగ్ ఆఫర్ తర్వాత ఈక్విటీ షేర్‌లు కొనసాగింపుగా ఇంకా కలిగివుండే వారికి మరియు వారి ఈక్విటీ షేర్‌లను ఈక్విటీ షేర్ ("ఎగ్జిట్ వెల") ఒక్కంటికీ రూ.31.78/- యొక్క ఎగ్జిట్ వెల వద్ద భారత రాష్ట్రపతికి ("ఎక్వైరర్") వారి ఈక్విటీ షేర్‌లు ఇచ్చే ఆసక్తి గల వారికి తెలియజేయుటకు. ఆఫర్ యొక్క ఎగ్జిట్ లెటర్ రిమైండర్, ఎగ్జిట్ దరఖాస్తు ఫారంతోసహా (ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్) రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లకు నవంబర్ 16, 2024, జనవరి 04, 2025, ఏప్రిల్ 05, 2025 మరియు ఆగస్టు 02, 2025న "ఎగ్జిట్ ఆఫర్-PA"తో సహా పంపించబడింది. దీనికి సంబంధించిన చివరి ఫైనల్ రిమైండర్ నోటీస్ మే (.) 28, 2026న పంపించబడింది. ఇవి వార్తాపత్రికలో చివరి ప్రకటన అనీ మరియు ఇకపై తర్వాత తదుపరి ప్రచురణలు చేయబడవని దయచేసి గమనించగోరుతున్నాము. BSE దాని నోటీస్ నంబర్ 20240605-51 తేదీ జూన్ 05, 2024 ప్రకారం, షైన రిఫర్డ్ స్క్రిప్ BSE నుండి జూన్ 20, 2024 నుండి డీలిస్ట్ చేయబడినట్లు తెలియజేయబడింది. రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు డీలిస్టింగ్ ఆఫర్ తర్వాత, ఎవరైతే ఈక్విటీ షేర్‌లు ఇంకా కొనసాగింపుగా కలిగివున్నారో వారికి SEBI లెటర్ నం. SEBI/HO/CFD/RAC/DCR2/P/OW/2025/11275/1 తేదీ ఏప్రిల్ 21, 2025 అనుసరించి జూన్ 20, 2024 నుండి ఆపైన జూన్ 19, 2026కు ఈక్విటీ షేర్ ("ఎగ్జిట్ ప్రైస్") ఒక్కంటికీ రూ.31.78/- వద్ద ఎక్వైరర్‌కు వారి ఈక్విటీ షేర్‌లు ఇచ్చేటట్లు తదుపరి అవకాశం ఇవ్వబడింది. తదుపరి SEBI లెటర్ నం.1/12250/2026 తేదీ మే 22, 2026 ప్రకారం, రెసిడ్యుయల్ పబ్లిక్ షేర్‌హోల్డర్ నుండి దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూన్ 19, 2026గా ఇందుమూలముగా స్పష్టం చేయబడింది. ఇదే ఆఖరి మరియు ఫైనల్ రిమైండర్ లెటర్ అనీ, మరియు జూన్ 19, 2026 శుక్రవారం తర్వాత ముందు పేర్కొనబడిన దానిని అనుసరించి షేర్స్ ఇవ్వటానికి ఎటువంటి దరఖాస్తు ఇక అంగీకరించబడదని దయచేసి గమనించవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది. చెల్లుబాటుగల దరఖాస్తులు, అన్ని విధాలా సక్రమంగా పూర్తి చేయబడినవి జూన్ 19, 2026 యొక్క వ్యాపార వేళల యొక్క ముగింపు వరకు చెల్లింపు నిమిత్తం పరిగణించబడటం జరుగుతుంది.
జూన్ 19, 2026న లేదా ముందు స్వీకరించబడిన అన్ని దరఖాస్తులు ప్రోసెస్ చేయబడతాయి మరియు ఎక్వైరర్ ద్వారా అందిన ఎగ్జిట్ దరఖాస్తు ఫారం దానిలోని సంబంధిత క్యాలెండర్ నెల యొక్క చివరి నుండి 10 పని రోజులలోపుగా నెలవారీ ప్రాతిపదికపై చెల్లింపు చేయబడుతుంది మరియు చివరి చెల్లింపు జూన్ 19, 2026 నుండి 10 పని రోజులలోపుగా చేయబడుతుంది. అన్ని చెల్లుబాటుకాని దరఖాస్తులు రిజిస్ట్రార్/కంపెనీకి చివరిగా తెలిసిన చిరునామా వద్ద సంబంధిత షేర్ హోల్డర్‌లకు త్రిప్పి పంపబడతాయి.
ఆ ప్రకారం, ఇక తదుపరి ఆలస్యం లేకుండా, RTAకు వారి ఈక్విటీ షేర్‌లు ఇవ్వటానికి, కంపెనీ యొక్క రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు వెనువెంటనే వారి ఎగ్జిట్ దరఖాస్తు ఫారంను, అవసరమైన డాక్యుమెంట్‌లతోసహా దాఖలు చేయవచ్చును.
దయచేసి, ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్‌ను ఎగ్జిట్ దరఖాస్తు ఫారంతోసహా (ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్) కంపెనీ వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద, రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ www.skylinerta.com యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు ఆఫర్‌కు మేనేజర్ యొక్క వెబ్‌సైట్ www.corporateprofessonals.com వద్ద లేదా ఈ క్రింది లింక్ స్కాన్ చేయడం వలన access సాధ్యం పొందండి.
ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవటానికి ఈ QR కోడ్ దయచేసి స్కాన్ చేయండి
ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవటానికి ఈ QR కోడ్ దయచేసి స్కాన్ చేయండి
షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవటానికి ఈ QR కోడ్ దయచేసి స్కాన్ చేయండి
ప్రదేశం : లక్నో
తేది : మే 28, 2026
ఎక్వైరర్ కొరకు మరియు తరఫున
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)

# అనూహ్య రద్దీ వేళ... తెరపైకి వైకుంఠమ్-3 క్యూకాంప్లెక్స్

**తిరుమల, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న నేపథ్యంలో ఆలయం వెలుపల నాలుగైదు కిలోమీటర్లు వరకు లైన్లు వ్యాపిస్తున్నాయి. అక్కడ సదుపాయాలు కల్పిస్తున్నా వానకు, ఎండకు పూర్తిస్థాయిలో రక్షణ లేకపోతోంది. అదేగాక వెలుపల క్యూలైన్లు శిలాతోరణం, బాటగంగమ్మ ఆలయం, పాపవినాశనమ్ మార్గంలోని గోగర్భమ్ డ్యామ్ వరకు ఉన్న ప్రాంతాలు అటవీప్రాంతానికి సమీపంలోనే ఉన్నాయి. ఇక్కడ భక్తులకు తగిన భద్రత కల్పించలేక పోతున్నామనేది టిటిడి అధికారుల ఆలోచన. ఈ నేపథ్యంలో తిరుమలలో వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం అవసరాన్ని గత ఏడాది ప్రస్తుత టిటిడి బోర్డు ప్రతిపాదించింది. అప్పటి టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కూడా కొత్త ప్రతిపాదనలను బోర్డు ముందుంచారు. అప్పట్లోనే ఆదిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. అయితే అందుకు సరైన స్థలం ఎంపిక, నారాయణగిరి ఉద్యానవనాలకు సమీపంలోనే మూడో క్యూకాంప్లెక్స్ ఉండాలనేది నిర్ణయించారు. మళ్ళీ ఆ ఊసేలేకపోయింది. తాజాగా గత నెలరోజులుగా విపరీతంగా భక్తుల రద్దీపెరగడంతో ప్రత్యామ్నాయ మూడో క్యూకాంప్లెక్స్ అవసరాన్ని ప్రస్తుతం టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి గుర్తించారు. ఇప్పటికే వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ ప్రవేశాలు పూర్తిగా ఆర్జితసేవల భక్తులు, విఐపి బ్రేక్ దర్శనాలు, ఇతరత్రా సేవల భక్తులకు కంపార్టుమెంట్లు వినియోగిస్తున్నారు. సాధారణ సర్వదర్శనం భక్తులకు సుదూర క్యూలైన్లలో గంటల తరబడి నిలబడి, నిరీక్షించి చివరకు వైకుంఠమ్2 క్యూకాంప్లెక్స్ చేరుకోవాల్సి వస్తోంది. దీనంతటినీ పరిగణనలోనికి తీసుకుని తాజాగా వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ అవసరం ఉందని స్పష్టమైన నిర్ణయానికి వచ్చారు. తిరుమలలో ఉన్న వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62 కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కో కంపార్టుమెంట్‌లో 350మంది నుండి 400మంది వరకు భక్తులు కూర్చోబెట్టినా 25వేల మందికి మించి భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకోవాల్సి ఉంది. 40వేలమంది భక్తులు దాటితే ఇక క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపిస్తాయి. దీన్ని కొంతవరకు నియంత్రించేందుకు వైకుంఠమ్ 3 అవసరం ఉందని గుర్తించారు. ఈ క్యూ కాంప్లెక్స్‌ను తిరుమలలో ఆలయం సమీపంలోనే ఉన్న ఆర్‌బి సెంటర్‌లో నివాసముంటున్న స్థానికులను ఖాళీ చేయించి అక్కడ కొత్త కాంప్లెక్స్ నిర్మించాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అయితే స్థానికంగా ఉంటున్న వారిని తిరుపతికి తరలించి ప్రత్యామ్నాయం చూపాలని కూడా టిటిడి నిర్ణయం. కానీ ఆర్‌బి సెంటర్‌లో ఉంటున్న నివాసితులు మాత్రం తమకు బాలాజీనగర్ లోనే ఇళ్ళు కేటాయించాలని సూచిస్తున్నారు. దీనిపై ఇప్పటికే తర్జనభర్జనలు జరుగుతున్నాయి. అయితే ఆర్‌బి సెంటర్ గాకుండా మరోచోట 3వ క్యూకాంప్లెక్స్ నిర్మించినా భక్తులకు ఆలయంలోనికి చేరుకోవడం దూరం భారమవుతుంది. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీ సాధారణ రోజుల్లోనూ 90వేల మందికి తగ్గడం లేదు. దర్శనాలు సరాసరి 70వేల మంది వరకు చేయిస్తున్నారు. ఉన్న వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు 40వేల మందికి మాత్రమే సరిపోతోంది. అదనంగా మూడో కాంప్లెక్స్ నిర్మిస్తే మరో 20వేల మంది వరకు భక్తులను అక్కడ ఉంచేందుకు సులభమవుతుంది. మరీ మన టిటిడి అధికారులు రానున్న టిటిడి బోర్డు సమావేశంలో మరోసారి చర్చించి ప్రతిపాదనలు అమలుచేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. తిరుమలలో ఉన్న 7,700 వసతి గదులు కూడా సరిపోవడం లేదు. పైగా ఐదు యాత్రికుల వసతి సముదాయాల్లోనూ 20వేల మంది వరకు సామాన్యభక్తులకు వసతి కల్పిస్తోంది. మరీ అదనపు మూడో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నిర్మాణానికి రానున్న బ్రహ్మోత్సవాల్లో శంకుస్థాపన చేయించాలనేది కూడా అదికారుల ఆలోచన. సామాన్యభక్తులకు చాంతాండంత క్యూలైన్ల కష్టాలు తప్పడం లేదు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టు మెంట్లు నిండితే ఎక్కడ నుండి భక్తులను వెలుపల క్యూలైన్లలో అనుమతిస్తారనేది ఇప్పటికీ కూడా సామాన్య భక్తులకు అయోమయమే. భక్తుడు సంతోషంగా స్వామివారి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణ మవ్వాలని అటు సిఎం చంద్రబాబు ఇటు టిటిడి బోర్డు పెద్దలు అనుకుంటున్నా ఆచరణలో మాత్రం అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ఎంతమందికి దర్శనాలు చేయించామనే గణాంకాలు తప్ప ఎంత త్వరగా క్యూలైన్లలో అనుమతించి, ఎంత దగ్గరగా అనుమతించామనేది మాత్రం మచ్చుకైనా అధికారుల్లో ఆలోచన లేకపోతోంది.

### ఆర్‌బి సెంటర్ ప్రాంతంలో నూతన భవనం నిర్మాణం

# 'సర్' సమర్థవంతంగా నిర్వహించాలి

**తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతి, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- 2026 (సర్)కార్యక్రమాన్ని పారదర్శకంగా, ఖచ్చితత్వంతో సమర్థవంతంగా నిర్వహించాలని ఓటర్ల నమోదుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉపాధ్యాయ నగర్, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో మంగళం తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం అమలును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలిస్తూ, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసు కోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు బూత్ లెవల్ ఆఫీసర్లు, ఇఆర్ఒలు, సూపర్వైజర్లతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. ఇంటింటి సర్వేను క్షుణ్ణంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారు, డూప్లికేట్ నమోదులను గుర్తించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తొలగించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

ఫీల్డ్ స్థాయిలో బిఎల్ఒలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శారదాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి ఆర్డీఒ రామ్మోహన్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి తహసీల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి ు, అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధంకండి

● రెండేళ్ళ వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం అసమర్థ విధానాల పట్ల ప్రజలు విసిగి పోయారు: వైఎస్ జగన్



**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండేళ్ళ వ్యవధిలోనే కూటమి ప్రభుత్వ అసమర్థ విధానాల పట్ల ప్రజలు విసిగిపోయారని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రచార ఆర్బాటాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిస్థాయిలో జగన్ దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసిపి జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసిపి జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్ గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు.

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం "వెన్నుపోటు రెండేళ్లు" పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

# జంతువుల వధ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు

● బక్రీదు సందర్భంగా చట్టాలను పాటించాలి ● జంతు హింసకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు ● మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక




**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** బక్రీదు పండుగ సందర్భంగా జంతువుల వధ, రవాణా, సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ చట్టాలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించా లని రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖల మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జంతువుల రవాణా, సంరక్షణ, వధకు సంబంధించి ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని, ఇవి జాతీయ స్థాయిలో రూపొందించబడినప్పటికీ, అనుమతులు, నిషేధాలు రాష్ట్రానికొక విధంగా ఉంటాయని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాంసాహార అవసరాల కోసం మేకలు, గొర్రెలు, పందులు, కోళ్లు, బాతులు, చేపలు, పునరుత్పత్తికి వినియోగించని గేదెలను మాత్రమే వధించేందుకు అనుమతి ఉందన్నా రు. అయితే ఆవులు, దూడలు, ఒంటెల వధను రాష్ట్రంలో పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. పశువులను రవాణా చేసే సమయంలో వాటికి ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా జంతు సంరక్షణ చట్టాలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో పశువు లను తరలించడం, నిషేధిత జంతువులను వధించడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఎవరైనా ఆవులు, దూడలు, ఒంటెలను వధించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసినా, జంతు హింస నివారణ చట్టం, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం, పశుసంర క్షణ చట్టం ప్రకారం కఠిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

బక్రీదు సందర్భంగా క్షేత్రస్థాయిలోని పశువైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని అనధికార పశువుల వధను అరికట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ చట్టాలు, నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీప పోలీస్ అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, చట్టబద్ధంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.




# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు

● శాస్త్రీయ విద్యా విధానం లక్ష్యంగా పిడిఎస్‌యు పోరాటం: రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్

**తిరుపతి, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా శాస్త్రీయ విద్యా విధానం, సమసమాజ స్థాపనే లక్ష్యంగా పిడిఎస్‌యు పనిచేస్తుందని, దీనికి ఆకర్షితులై వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు ఇందులో చేరడం జరుగుతోందని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ చెప్పారు. బుధవారం తిరుపతి నారాయణపురంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.జాకీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయికుమార్, నరసింహులు, రెడ్డి రామ్, శ్రీరామ్, వెంకట తేజాలు పిడిఎస్‌యులో చేరారు. వీరికి పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కె. భాస్కర్ విద్యార్థి సంఘం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వంగా విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. యువగళంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన ఒక హామీని కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవడానికి బదులు నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘం నేతలు నేడు పిడిఎస్‌యులో చేరడం ఆహ్వానించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎస్ జాకీర్, ప్రధాన కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయని ఏ శాఖలో అవినీతి జరిగినా ప్రశ్నించే డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విద్యారంగ వ్యవస్థలోని ఈ దుష్పరిణామాలను ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు.

## తిరుపతి ఐఐటిలో జూన్ 6 ఓపెన్ హౌస్

**శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిలో జూన్ 6న ఓపెన్ సెషన్‌ను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ తెలిపారు. 12 సంవత్సరాలుగా విద్యారంగంలోనూ, సామాజిక రంగంలో తమదైన శైలిలో ముందుకు వెళుతున్న ఐఐటి ఎన్నో ఒప్పందాలను చేసుకుందన్నారు. సత్ఫలితాలు సాధిస్తున్న ఐఐటిలో ఈ ఏడాది కొత్త అడ్మిషన్ల కోసం జూన్ 6 ఓపెన్ హౌస్‌ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలను రెండు విధాలుగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆన్‌లైన్, అలాగే ఓపన్ హౌస్ విధానంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. జెఇఇ అడ్వాన్స్ 2026 పరీక్షల్లో అర్హత సాధించిన వారు ఓపెన్ హౌస్‌లో పాల్గొనవచ్చునని ఇక్కడ సదుపాయాలు, విద్యావిధానం, వాతావరణాన్ని పరిశీలించుకోవచ్చునని డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. తిరుపతి ఐఐటిలో ఒక్క విద్యాపరంగానే కాకుండా సామాజిక, క్రీడా రంగాల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా హాజరై ఇకనకడ సదుపాయాలను పరిశీలించవచ్చునన్నారు. దేశంలోని ఐఐటిలతో పోటీ పడుతూ సామాజిక కార్యక్రమాలతో మమేకమౌతున్న అంశాలను ప్రత్యక్షంగా చూసి క్యాంపస్‌ను ఎంపిక చేసుకోవచ్చునని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.

## ఆకివీడు ఆలయ వివాదం విచారణ జులై 13కు వాయిదా

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆకివీడు ఆలయ నిర్మాణంపై సుప్రీంకోర్టులో కమిటీ తరఫు న్యాయవాది సుయోధన్ వాదనలు వినిపించారు. గత వారం విచారణ సందర్భంగా యధాతథ స్థితి కొనసాగించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ఆదేశించింది. దీంతోపాటు ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది. నోటీసులకు ఆలయ కమిటీ కౌంటర్ దాఖలు చేసింది. వేసవి సెలవుల్లో కేసు పూర్తి విచారణ జరపాలని సుయోధన్ కోరారు. సుప్రీంకోర్టు తిరిగి ప్రారంభమయ్యాక విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంది. ఆ లోపు రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రతివాదులంతా కౌంటర్లు దాఖలు చేయాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి విచారణను జులై 13కి వాయిదా వేసింది.

## తిరుమల ఘాట్‌లో కూలిన చెట్టు

**తిరుమల, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం కొండల్లోని తిరుమల రెండో ఘాట్‌లో బుధవారం ఉదయం ఓ చెట్టు ఉన్నఫళంగా కూలిపోయింది. ఈ సమయంలో వాహనాలు రాకపోకలు లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఎప్పుడూ కిటకిటలాడే ఈ ఘాట్‌లో అదృష్టవశాత్తు చెట్టుకూలిన సమయంలో వాహనాలు లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. ప్రాణనష్టం కూడా జరగలేదు. కూలిపోయిన చెట్టును వెంటనే తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూశారు.

# నీటి కుంటలో మునిగి ముగ్గురు పిల్లలు మృతి

**రొద్దం, మే 27 ప్రభాతవార్త:** రొద్దం మండల పరిధిలోని నారనాగేపల్లి గ్రామంలో నీటి కుంటలో పడి ముగ్గరు చిన్నారులు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి వివరాలకు వెళ్తే అజయ్ రెడ్డి కల్పన దంపతులకు ఇద్దరు కొడుకులు దరహాసిరెడ్డి (12) హర్షిత్ రెడ్డి (10) ఇద్దరు కొడుకులు శ్రీదేవి కి సృజనా రెడ్డి (11) సం ముగ్గురు కలిసి గ్రామ సమీపంలో వీర చిన్నయ్య స్వామి గుడి దగ్గర నల్ల నేరేడు పండ్లు చెట్టు దగ్గరికి వెళ్లి అక్కడ నేరేడు పండ్లు తిని పక్కనే ఉన్న నీటి కుంటలో సరదాగా నీళ్లలో ఆడుకుందామని పోవడం జరిగింది కుంటలో నీరు ఎక్కువ ఉండడంతో ఒకరి తర్వాత ఒకరు నీళ్లలో మునిగిపోవడం జరిగింది విషయం తెలుసుకొని గ్రామస్తులు తల్లిదండ్రులకు విషయం తెలియజేయడం జరిగింది ఒకే ఇంటిలో ఇద్దరు మరొక కుటుంబంలో ఒకరు ఉన్న కొడుకులను పోగొట్టుకొని ఆ తల్లిదండ్రులు ఆవేదన రోధిస్తుంటే గ్రామం మొత్తం కంటతడి పెట్టింది ఇలాంటి సంఘటనలు ఎక్కడ ఎవరికి రాకూడదని గ్రామస్తులు బంధువులు ఆ తల్లిదండ్రులను ఎంత ఓదార్చిన తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రి సవిత స్పందిస్తూ చిన్నారుల దుర్మరణం బాధాకరమని బిడ్డలు కోల్పోయిన తల్లిదండ్రుల కడుపుకోత ఎవరు తీర్చలేనిది ఒకే గ్రామంలో ముగ్గరు పిల్లలు చనిపోవడం చాలా దురదృష్టకరమని చనిపోయిన పిల్లల కుటుంబాలకు అండగా ఉంటామని సెలవుల దృష్ట్యా చిన్నారుల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నీరు ఉన్న పరిసర ప్రాంతాలకు పిల్లలను వెళ్లకుండా కట్టడి చేయాలని ఈ కష్టాన్ని నష్టాన్ని ఎవరూ పూడ్చలేనని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.



# అనంతలో గంజాయిపై ఉక్కుపాదం

● 7 కిలోల గంజాయి స్వాధీనం ● 14 మంది గంజాయి విక్రేతల ముఠా అరెస్ట్

**అనంతపురం క్రైమ్ మే 27 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా పోలీసులు గంజాయి విక్రేతలపై ఉక్కు పాదం మోపారు ఏకంగా 7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 14 మంది గంజాయి విక్రేతల ముఠాను అరెస్టు చేశారు. వీరిలో ఒక కింగ్ పిన్ సహా ఐదుగురు పాతనేరస్తులు ఉన్నారు. మిగితా 9 మంది గంజాయిని పాకెట్ల రూపంలో స్థానికంగా విక్రయిస్తున్నవారువున్నారు. తీగలాగితే డొంక కదిలిన వైనంగా గంజాయి టెస్టింగ్ కిట్లు ద్వారా అనంతపురంలో భారీగా టెస్టులు నిర్వహించారు. పలువురికి పాజిటివ్ రావడంతో వారిపై ప్రత్యేక పోలీసు నిఘా విచారణ చేపట్టారు. వీరి విచారణ ఆధారంగానే గంజాయి సేవించే వారిని గుర్తించి కౌన్సెలింగ్ పరివర్తనకు పోలీసుల ప్రయత్నం చేసారు. గంజాయి ఎవరు విక్రయిస్తున్నారు, సరఫరా/అక్రమ రవాణా ఎవరు చేస్తున్నారు? ఎక్కడి నుండి తెస్తున్నారనే కోణంలో ఎస్పీ కనుసన్నలలో లోతైన విచారణ జరిపారు. టెస్టింగ్ కిట్ల ద్వారా నిందితులను వేటాడిన పోలీసులు గంజాయి ముఠా గుట్టురట్టు చేసిన వివరాలు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు.

**గంజాయి టెస్టింగ్ కిట్లతో కదిలిన డొంక:** జిల్లాలో గంజాయి నిర్మూలనకు ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు వినూత్నంగా "గంజాయి టెస్టింగ్ కిట్లను" రంగంలోకి దించారు. నగరంలో పలువురు అనుమానితులకు ఈ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు పాజిటివ్ అని తేలింది. దీనిని తీగలాగితే డొంక కదిలిన వైనంగా మార్చుకుంటూ, పాజిటివ్ వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టి పోలీసులు లోతుగా విచారించారు. ఈ విచారణ ఆధారంగానే గంజాయి సేవించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్‌తో పాటు అసలు గంజాయిని ఎక్కడి నుండి తెస్తున్నారు, ఎవరు సరఫరా చేస్తున్నారనే కోణంలో విచారించి ఈ 14 మంది ముఠా గుట్టురట్టు చేశారు.

## ఆర్‌టిసి బస్సు- జెసిబి ఢీ: 20 మందికి గాయాలు

**కోవూరు (నెల్లూరు), మే 27, ప్రభాతవార్త:** కోవూరు మండలం పడుగుపాడు సమీపంలోని టాటా షోరూమ్ వద్ద బుధవారం మధ్యాహ్నం తృటిలో తప్పింది. పడుగుపాడు ప్రాంతంలో రోడ్డు పనులు చేస్తున్న జేసీబీని కావలి నుంచి నెల్లూరు వైపు వస్తున్న నాన్ స్టాప్ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి వేగంగా జేసీబీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ కె. బాల వెంకయ్య క్యాబిన్‌లోనే ఇరుక్కుని తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికులు ఎట్టకేలకు శ్రమించి క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి 108 అంబులెన్స్ ద్వారా నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై ముత్యాలరావులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన 12 మందిని రెంబు అంబులెన్స్‌ల ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరో 6మంది ఆటోలో చికిత్స నిమిత్తం కోవూరకు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారు. కావలి నుంచి నెల్లూరుకు వస్తున్న ఈ బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. డ్రైవర్ నిద్రమత్తుకు గురికావడంతో బస్సును అదుపు చేయలేక రోడ్డు పనులు చేస్తున్న జేసీబీని ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదం కారణంగా మినీ జాతీయ రహదారిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, సిబ్బందితో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు వేగంగా రావడం దానిని అదుపు చేయలేకపోవడంతో రోడ్డు పనులు చేస్తున్న జేసీబీని ఢీకొట్టడం జరిగిందని, దీంతో బస్సు డ్రైవర్‌కు కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 'బక్రీద్ పండగ సందర్భంగా ఆవులను కుర్బాని ఇవ్వొద్దు'

**అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో:** పవిత్ర బక్రీద్ పండగను పురస్కరించుకొని గొర్రెలు, మేకలు, ఒంటెలను కుర్బానీ ఇవ్వవచ్చని, గోవధ వివాదాలను ఫుల్ స్టాప్ పెట్టేందుకు గోవులను కుర్బానీ ఇవ్వవద్దని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. హిందూ సాంప్రదాయాల్లో పవిత్రంగా భావించి గోపూజ చేస్తున్నందున గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. బుధవారం అనంతపురంలో విలేకరుల సమావేశంలో యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ మత సామరస్యం దేశ సౌభ్రాతృత్వం పరస్పర గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హిందువులు ఆవును గోమాతగా, లక్ష్మీ స్వరూపంగా అత్యంత పవిత్రంగా పూజిస్తారు. అలాగే చాలా రాష్ట్రాల్లో గోవధపై చట్టపరమైన నిషేధాలు కూడా ఉన్నాయన్నారు. యునైటెడ్ జాయింట్ ఆక్షన్ కమిటీ చేస్తున్న ప్రతిపాదన ఏమంటే దేశంలో గోవధ వివాదాలకు పూర్తిగా ముగింపు పలకడానికి, భారత ప్రభుత్వం ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తోంది.

ఈ కార్యక్రమంలో యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్ సాబ్, మాజీ మేయర్ వసీం, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనారిటీ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ బాబాషా, టీడీపీ నాయకులు జేఎం బాషా, వైసీపీ నాయకులు ఇషాక్, గరీబ్ క దర్ద్ జీలాన్, జమైత్ ఇస్లామీ నగర జనరల్ సెక్రటరీ హాజీపీరా, షఫీ, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు హైవే మొబైల్స్ నిరంతర పెట్రోలింగ్

● ఐదు మొబైల్ ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ వాహనాలకు ప్రత్యేక భద్రతా సామగ్రి అందజేత

**తిరుపతి, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం తిరుపతి, తిరుమలకు దేశం నలుమూలల నుండి వచ్చే యాత్రికుల, జిల్లా ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. తిరుపతికి వచ్చే ప్రధాన జాతీయ మార్గాల్లో ఐదు మొబైల్ ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ వాహనాల సిబ్బందికి సేఫ్టీ రిఫ్లెక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ బాటన్ లైట్లు, సేఫ్టీ ట్రాఫిక్ కోన్స్, రేడియం రిఫ్లెక్టివ్ టేప్ రోల్స్, రాపిడ్ డ్రగ్ టెస్టింగ్ కిట్లతో పాటు వాటర్ బాటిల్స్, సన్ గ్లాసెస్, క్యాప్స్, టార్చ్ లైట్స్ తదితర సామగ్రిని అందజేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ సలిజామల వెంకటేశ్వర్ తెలిపారు. తిరుపతి జిల్లా మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే 43 బ్లాక్ స్పాట్లను గుర్తించి, అందులో 20 ప్రాంతాల్లో ఇప్పటికే స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, రేడియం సూచికలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన ప్రాంతాల్లో పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

రాత్రి వేళల్లో రహదారులపై నిలిపివేసే భారీ వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో హైవే మొబైల్ బృందాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిలిచిపోయిన వాహనాలను వెంటనే పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నాయని వెల్లడించారు. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ట్రాక్టర్లు, ట్రాలీలు భారీ వాహనాలకు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అమర్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు భద్రత గంజాయి నియంత్రణ చర్యల కోసం రూ.15 లక్షలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో సుమారు 10వేల గంజాయి టెస్టింగ్ కిట్లను కొనుగోలు చేసి అన్ని పోలీస్ స్టేషన్లకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పోలీస్, రెవెన్యూ, రవాణా నేషనల్ హైవే అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ముమ్మర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో గుర్తించిన 48 బ్లాక్ స్పాట్లను ఉన్నతాధికారుల బృందం స్వయంగా పరిశీలించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టిందని, మెజారిటీ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని వెల్లడించారు. తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్ర ప్రతిష్ఠను కాపాడేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని, ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవిమనోహరచారి, డిఎస్పీ గీతాకుమారి, భక్తవత్సలం, కొండయ్యనాయుడు పాల్గొన్నారు.



**మళ్లీ తెరపైకి కల్తీ నెయ్యి వ్యవహారం**

# ఏడుగురిపై ప్రభుత్వం చర్యలు

**తిరుమల, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా, వినియోగం చేసిన పాపంలో విచారణ సంస్థలు తమ నివేదికలు అందజేశాయి. 2019-24 మధ్యకాలంలో టిటిడి నిబంధనలకు విరుద్ధంగా నెయ్యి కొనుగోలు చేయడానికి, సరఫరాకు టెండర్లు పిలవడం, అర్హత లేకున్నా ఖరారు చేయడం వంటి లోపాల్లో కొందరు అధికారుల ప్రమేయంపై నివేదికల్లో స్పష్టం చేసాయి. ఇప్పటికే సిట్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇఒ ఎకె సింఘాల్‌ను బదలీ చేసింది. ఇంకా కొందరు అధికారుల పైనా చర్యలు తీసుకుంది. ఇప్పుడు సిట్ నివేదికల ఆధారంగానే మరో ఏడుగురు అధికారుల తప్పిదాలపై ప్రభుత్వం చర్యలకు సిద్దమైంది. లడ్డూలకు కల్తీ నెయ్యి పంపిన వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన వైష్ణవీ డెయిరీతో కుమ్మక్కైన ఏడుగురు కార్మిక శాఖ అధికారులపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. కార్మిక శాఖ ఫ్యాక్టరీస్ బాయిలర్స్ శాఖ నిబంధనలు, రాష్ట్ర పౌరసేవల ప్రవర్తనా నియమాలు 1964, ఎపిసిఎస్ నిబంధనలు 1991 అనుసరించి అభియోగాలు నమోదు చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు అధికారులు తమపై వచ్చిన ఆరోపణలపై పది రోజుల్లోగా లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శేషగిరిబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడిన వైష్ణవీ డెయిరీకి టిటిడి అధికారులతోపాటు ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అధికారులు సహకరించినట్టు వెల్లడైంది.

తనిఖీల సమయంలో లోపాలను గుర్తించకుండా ఈ అధికారులు డెయిరీ సంస్థకి సహకరించినట్లు తేలింది. డెయిరీకి సహకరించిన ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలకు సిద్ధమైంది.

డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా పని చేసి విశ్రాంతి అయిన కర్రి పరమేశ్వరరావు, విజయవాడ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.సత్యనారాయణ, ప్రస్తుతం ఏలూరులో బాయిలర్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఎంవీఎల్ నరసింహరాజు, నెల్లూరులో బాయిలర్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న టి.సుష్మా, తిరుపతిలో బాయిలర్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న పి.రాంబాబు, చిత్తూరు, నెల్లూరులో బాయిలర్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఎన్.శివశంకరరెడ్డి, నెల్లూరులోని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయంలో సూపర్‌వైజర్‌గా పనిచేసి విశ్రాంతి అయిన బి.రమేశ్‌బాబుపై ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. ఈ అభియోగాలకు సంబంధించి పది రోజుల్లోగా లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. దీనిపై మరి వెలువడనున్న సమాచారంపై మరికొంత మందిపై చర్యలకు సిద్దమవుతోంది.

# టిడిపి కార్యకర్తలే రథ సారథులు

● వారి అభీష్టం మేరకు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులకు టిక్కెట్లు ● కార్యకర్తల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం ● రూ.5 లక్షలతో బీమా రక్షణ
● టిడిపి పొలిటికల్ యూనివర్సిటీ ● సామాన్య కార్యకర్తలకు రాజకీయ ఉద్దండులుగా తర్ఫీదు ● మహానాడులో మంత్రి సవిత
● పార్టీకి మంత్రి సవిత రూ.50లక్షల విరాళం ● మంతి సవిత ప్రసంగంపై సిఎం చంద్రబాబు అభినందనలు



మహానాడులో చంద్రబాబుతో పాల్గొన్న బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సచివాలయం, మే 27 ప్రభాతవార్త:** టిడిపిలో కార్యకర్తలే రథ సారథులని, వారి అభీష్టం మేరకే ఎంపి,ఎమ్మెల్యేల అభ్యర్థులను ఖరారు చేస్తారని మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సుశిక్షితుడైన క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా టిడిపి అధిష్టానం తీర్చిదిద్దితే గొడ్డలి పార్టీ తమ పార్టీ కార్యకర్తలను సంఘ విద్రోహ శక్తులుగా తయారుచేస్తుందంటూ వైసిపిపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు సందర్భంగా కార్యకర్తే అధినేత అంశంపై తీర్మానం సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలుగుజాతి అభ్యున్నతికి, యువత, కార్మిక, కర్షకుల కోసం అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి, 9నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ఆనాటి అగ్ర వర్ణాల దురహంకారాన్ని నిలదీస్తు, అణగారిన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు మాత్రమే కాదని, బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చిన మంత్రాక్షరాలని కొనియాడారు. దేశానికి స్వాతం త్ర్యం 1947లో వస్తే, రెండు తెలుగు రాష్ట్రాలకు అన్న ఎన్టీఆర్ రాకతో సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎన్టీఆర్, సిఎం చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ భుజానకెత్తుకుని పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు.

**క్యాడర్ నిర్ణయమే ఫైనల్:** కార్యకర్త అధినేత అని నిరూపించిన పార్టీ తెలుగుదేశమని మంత్రి సవిత స్పష్టంచేశారు. తెలుగుదేశం పార్టీని నడిపేది కార్యకర్తలేనని, ఐవిఆర్ సర్వేలో వారు మెచ్చిన నాయకులకే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా అవకాశం లభిస్తుందని తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకే సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అగ్రతాంబూ లం వేస్తున్నారన్నారు. పార్టీ అభివృద్ధికి కృషిచేసిన కార్యకర్తలకు మాత్రమే రాబోయే ఎన్నికల్లోనైనా ప్రాధాన్యం ఇస్తామని ఇప్పటి మంత్రి నారా లోకేష్ తేల్చి చెప్పారని మంత్రి సవిత తెలిపారు.

**టిడిపి పొలిటికల్ యూనివర్సిటీ:** తెలుగుదేశం పార్టీ ఓ పొలిటికల్ యూనివర్సిటీ అని, పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎంతోమందిని రాష్ట్ర మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా తీర్చిదిద్దందన్నారు. విజయనగరం జిల్లా గజపతి నగరానికి చెందిన ఒక సామాన్య కార్యకర్త అయిన శ్రీదేవికి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించింద న్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు లాంటి కార్యకర్తలెందరికో రాజకీయ ప్రాధాన్యమిచ్చాం న్నారు. కార్యకర్తలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దా లన్న ఉద్దేశంతో ట్రిపుల్ ఈ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషిచేసే కార్యకర్తలకు ప్రమాదం జరిగితే, ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేలా రూ.5లక్షల ప్రమాద బీమాను పార్టీ పరంగా అందిస్తుందన్నారు. మహిళా సాధికార తకు మొట్టమొదటిసారి ప్రాధాన్యమిచ్చిన పార్టీ టిడిపియేనన్నారు. మహిళలకు ఆస్తుల్లో వాటా కల్పించడంతో పాటు మహిళా యూనివర్సిటీని అన్న ఎన్టీఆర్ స్థాపించారన్నారు. సిఎం చంద్రబాబు మహిళా పక్షపాతి అని అన్నారు. దీపం పథకాలు, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలకు శ్రీకారం చుట్టి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మంత్రి లోకేష్ సైతం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

**మంత్రి సవితకు చంద్రబాబు అభినందనలు:** కార్యకర్తే అధినేత తీర్మానం సందర్భంగా మంత్రి సవిత ప్రసంగం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి హాజరైన కార్యకర్తల్లో జోష్ నింపింది. టిడిపిలో కార్యకర్తల అభ్యున్నతి, వారికిచ్చే ప్రాధాన్యంతో పాటు వైసిపిలో కార్యకర్తలను ఎలా వాడుకుంటుంది మంత్రి సవిత వివరించిన తీరుపై సభలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. ప్రసంగం పూర్తికాగానే మంత్రి సవితను పిలిచి సిఎం చంద్రబాబు నాయుడు తన పక్కనే కూర్చుండబెట్టుకొని అభినందించారు.

**పార్టీకి మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం:** పార్టీ అభివృద్ధికి మహానాడు వేదికగా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు విరాళాలు ప్రకటించారు. మంత్రి సవిత రూ.50 లక్షల విరాళం అందజేసినట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.



# చింతకాయల విజయ్‌కు రాజ్యసభలో స్థానం కల్పించాలి

● మాకవరపాలెం టిడిపి మినీ మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

**అనకాపల్లి (మాకవరపాలెం), మే 27 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మాకవరపాలెంలో ఘనంగా మినీ మహానాడు నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు ఆధ్వర్యంలో దివంగత నేత టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకర్తలు నాయకులు సమక్షంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. మాకవరపాలెంలో పండగ వాతావరణం కనిపించింది, భారీ పెక్సీలతో ఆ ప్రాంతమంతా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. థియేటర్ లోపల భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి అమరావతిలో పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించే మహానాడును మండల టిడిపి నాయకులు సీనియర్ కార్యకర్తలు మహిళలు నేరుగా వీక్షించే విధంగా భారీ స్కిన్ ఏర్పాటుతో మహానాడులో నేరుగా పాల్గొనే అనుభూతి కలిగిందంటూ కార్యకర్తలు మరింత ఆనందం వ్యక్తిపరిచారు. కార్యక్రమంలో ముఖ్యంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనయుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌కు రాజ్యసభకు అవకాశం కల్పించాలంటూ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మినీ మహానాడులో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా కరతాళ ధ్వనులతో ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా అల్లు రామునాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అయ్యన్న కుటుంబమంతా 44 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలు అందించింది అన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చింతకాయల విజయ్ 2009వ సంవత్సరం నుంచి పార్టీ అభివృద్ధి కోసం అనునిత్యం శక్తి వంచన లేకకుండా పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు ఉందన్నారు. అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా మూడుసార్లు ప్రయత్నం చేసి వివిధ కారణాల వలన పార్టీ ఆదేశాల మేరకు నిబద్ధత కలిగిన కార్యకర్తలగా విజయ్ చేసిన కృషిని పార్టీ అధిష్టానం గుర్తించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న చింతకాయల విజయ్ కి రాజ్యసభలో అవకాశం కల్పించాలని మాకవరపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో అభ్యర్థిస్తున్నట్లు, పార్టీ అధిష్టానం గుర్తించాలని నాయుడు కోరారు.

మహానాడు తొలి రోజు కార్యక్రమంలో మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు రుత్తల రమణమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్, పాపయ్యపాలెం మాజీ ఎంపీటీసీ వబ్బులరెడ్డి సుబ్బలక్ష్మి ్మ, తామరం సీనియర్ టిడిపి నాయకురాలు పెద్దమ్మలు తదితరులను పర్యవేక్షకుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. టిడిపి సీనియర్ నాయకులు వబ్బులరెడ్డి వెంకటరమణ నిర్వహణలో పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీరంరెడ్డి వెంకట చినబాబు, పోతల రాంబాబు,అల్లు రామునాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ, సభలో వివిధ అంశాలపై క్షుణ్ణంగా ప్రసంగించారు. కార్యక్రమంలో లాలం రాము, రుత్తల నాని, అడిగర్ల శ్రీనివాసరావు, శ్రీరంరెడ్డి రమణ,రుత్తల నందకిశోర్, మళ్ల జైబాబు, పాసేపు సురేష్, సిద్ధాబత్తుల శీను,రుత్తల వెంకటేశ్వరరావు (జమిందార్) కేతిరెడ్డి చిరంజీవి, సబ్బవరపు వెంకటరమణ, చిరంజీవి రాజు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య కార్యక్రమం సేవలు జిల్లా మొత్తం అందించాలి: ఎన్‌టిఆర్ కలెక్టర్



శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్‌లు అందచేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త:** మానసిక ఆరోగ్య కార్యక్రమం సేవలను కేవలం జి.కొండూరు, కొండపల్లి మండలాల్లోనే కాకుండా ఎన్‌టిఆర్ జిల్లా మొత్తం విస్తరించాలని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా కోరారు. ఇబ్రహీంపట్నం యండిఓ కార్యాలయంలో బుధవారం నైపుణ్య శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్‌లను కలెక్టర్ చేతుల మీదుగా అందచేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షత మండలంలో కమ్యూనిటీ మెంటల్ హెల్త్‌కార్యక్రమాలు చేపట్టడం ప్రయోజనకరంగా ఉందన్నారు. మానసిక సమస్యలను మందుల ద్వారానే కాకుండా నైపుణ్యశిక్షణలు త్వరగా కోలుకునే విధంగా దృష్టిమళ్ళింపుకు ఉపయోగపడతాయని రైజ్ సెంటర్‌లలో అందించే శిక్షణలు కూడా వినియోగించుకోవాలని సూచించారు. ప్రాజెక్టు లబ్ధిదారులకు రూ.2.40లక్షల విలువచేసే తోపుడు బండ్లు, టిస్టాల్, కూరగాయల వ్యాపారం, పండ్ల వ్యాపారం, ఫ్యాన్సి వస్తువుల వ్యాపారం, టైలరింగ్ మెటీరియల్ ను అందచేసారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బొల్లినేని కీర్తి, యంపిపి పాలడుగు జోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

**జూన్ 5నుండి జిల్లాలో సర్ సన్నద్ధత:** ఎన్‌టిఆర్ జిల్లాలో జూన్ 5వతేదీ నుండి సర్‌పై సన్నద్దత కార్యక్రమాలు జరుగుతాయని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. బుధవారం కంచికచర్లలో కలెక్టర్ పర్యటించి బిఎల్‌ఓలతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో నందిగా ఆర్డీఓ అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఏకు ఉగ్రవాదుల లింక్ కేసు

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సంచలనం సృష్టించిన విజయవాడ ఉగ్రవాదుల లింకు కేసును ఎన్ఐఏకు పోలీసు అప్పంగించింది. ఈ కేసులో నిందితు లందరిని కస్టడీకి తీసుకుని విచారించనట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శేఖర్ బాబు తెలిపారు. ఇప్పటికే టెర్ర లింకల కేసులు 15 మంది అరెస్టు. కేసు టోకేవర్‌కు కోర్టులో అఫడవిట్ దాఖలు ఎన్ఐఏ చేయనున్నది. పోలీసు నిందితులను కస్టడీకి తీసుకుని విచారించినప్పుడు అనేక నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో వారిని ఎన్ఐకి అప్పగించాలని పోలీసు నిర్ణయించింది. ఈ కేసులో నిందితులందరిని కస్టడీకి తీసుకుని విచారించినట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శేఖర్ బాబు తెలిపారు.

# నేటినుండి ఘాట్‌రోడ్డు మరమ్మత్తు పనులు

● కనకదుర్గానగర్ నుండి మాత్రమే భక్తులకు అనుమతి

**ఇంద్రకీలాద్రి, మే 27 ప్రభాతవార్త:** నేటి నుండి ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ మరమత్తు పనుల సందర్భంగా పూర్తిగా రాకపోకలు ఆపివేస్తామని దుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులు కనకదుర్గా నగర్ మీదుగా మాత్రమే రావాల్సి వుంటుందని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. భక్తులు కూడా ఆలయ సిబ్బందికి సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవాల్సిందిగా కోరుచు న్నాము. "కేవలం వృద్ధులకు, వికలాంగులకు, చంటి బిడ్డల తల్లులకు మాత్రమే లిఫ్ట్ వైపు నుండి కొండపైకి ప్రవేశం ఉంటుందని, మహా మండపం మెట్ల మార్గంలో కొండ పైకి చేరేందుకు ఏర్పాటు చేసామని ఇఒ వికె శీనా నాయక్ పేర్కొన్నారు.



**దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఇఒ వి.కె. శీనా నాయక్ అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటము, శేషవస్త్రం అందచేశారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించారు.

# ఆడబిడ్డలకు మహానాడు అంకితం

● రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలే లక్ష్యం ● ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ● వర్చువల్ విధానంలో మహానాడు 2026 ప్రారంభం



**గాజువాక, మే 27 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ లీడర్లు, కార్యకర్తల ఐక్యతను చాటుకునే వేదిక మహానాడు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మహానాడు2026 మొదటి రోజు సమావేశంలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు చేపట్టిన నేపథ్యంలో, ఈసారి మహానాడును పూర్తి డిజిటల్ మాధ్యమంలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ల నుంచి నేతలు, కార్యకర్తలతో పాటు అండమాన్ నికోబార్, విదేశాల నుంచి కూడా కేడర్ వర్చువల్‌గా హాజరవుతున్నట్లు తెలిపారు. మొన్నటి ఎన్నికల విజయంలో మహిళలదే కీలక పాత్ర అని, అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు అంకితం చేస్తూ మహిళా మహానాడుగా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం మహిళల కోసం స్త్రీ శక్తి కింద ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తోందన్నారు. గత ఏడాది లక్ష మంది మహిళలను ఎంట్రప్రెన్యూర్‌లుగా తయారు చేశామని, స్వయం ఎపి ద్వారా డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమల కోసం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా వేగంగా అనుమతులు ఇస్తున్నామని పల్లా తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎస్ఐపిబి ద్వారా 282 ప్రాజెక్టులకు రూ.11.27 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటికి ప్రారంభోత్సవ తేదీలను కూడా ముందే ఫిక్స్ చేశామన్నారు. ఏఐ, క్వాంటం, సెమీ కండక్టర్స్ రంగాలతో పాటు ఐదో తరం ఫైటర్ జెట్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి రానుందని, తిరుపతిలో బుల్లెట్ మోటారు సైకిల్ ప్రాజెక్టు కూడా దీనికి నిదర్శనమన్నారు. పార్టీలో ఎప్పుడూ యువతకు 63 శాతం ప్రాధాన్యత దక్కుతుందని పల్లా గుర్తుచేశారు. నిరుద్యోగుల కోసం మెగా డిఎస్సీ ద్వారా 15,941 పోస్టులు, 5,757 కానిస్టేబుల్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ చేపట్టడమే కాకుండా, 2026 జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎపిని స్వర్ణాంధ్రగా మార్చేందుకు 2047 విజన్ రూపొందించామని, టిడిపి కేవలం వచ్చే ఎన్నికల కోసం కాకుండా, రాబోయే తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు.



మహానాడులో ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యంపి సానా సతీష్‌బాబు

# పార్టీకి సానా సతీష్ రూ.1.50 కోట్ల విరాళం

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యకర్తల పండుగ మహానాడులో పార్టీకి భారీగా విరాళాలు వస్తున్నాయి. బుధవారం ప్రారంభమైన మహానాడులో రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు పార్టీకి రూ.1.50కోట్ల విరాళం ప్రకటించారు. పార్టీకి విరాళాలు ప్రకటించిన వారి పేర్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేదికపై ప్రకటిస్తూ భారీ విరాళం ఇచ్చిన సానా సతీష్‌ను ప్రశంసించారు. పార్టీని బలోపేతం చేయటానికి పార్టీ నిర్వహణకు, కార్యకర్తల సంక్షేమానికి నిధుల అవసరం ఉందని సియం పేర్కొన్నారు. ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు పార్టీకి విరాళాలు ప్రకటించారు.

**బక్రీద్ శుభాకాంక్షలు:** బక్రీద్ పర్వదినం త్యాగం, భక్తి, మానవతా విలువలకు ప్రతీక అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మహమద్ ప్రవక్త చూపించిన త్యాగనిరతి, దేవునిపై అచంచల విశ్వాసం, మానవాళికి ఆదర్శంగా పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో పరస్పర గౌరవంతో జీవించాలని బక్రీద్ సందేశం ఇస్తుందన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా వర్షాలు

## ఖరీఫ్ సేద్యం పనులకు అన్నదాతలు సన్నద్ధం



**అనంతపురం, మే 27 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా వర్షాలు పడడంతో అన్నదాతల్లో ఆనందం చిగురిస్తోంది. ఎక్కువ వర్షం పడిన మండలాల్లో వంకలు వాగులలో నీరు పాడడంతో పాటు వర్షంతో పాటు గాలి రావడంతో రోడ్లకు ఇరువైపులా చెట్లు కూలిపోయి వాహనదారులకు ఇబ్బంది అయింది. అనంతపురంలో పలుచోట్ల చెట్లు కూలిపోవడంతో మున్సిపల్ కార్పొరేషన్ వారు చెట్లను తొలగించే పనిలో ఉన్నారు.ఇలాంటి వర్షాలు మరో రెండు రోజులు పడితే వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం భూములను సిద్ధం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని రైతులు ఆశిస్తున్నాను. ఈ వర్షం వల్ల ఇన్నాళ్లు మండుటెండలతో ఇబ్బంది పడ్డ ప్రజలకు కొంత ఉపశమనం కలిగించినట్లు అయ్యింది. బుధవారం రాత్రి, గురువారం తెల్లవారుజామున పడిన వర్షపాత వివరాలు పరిశీలిస్తే.. అనంతపురం జిల్లాలో ఆత్మకూరు 78, ఒక రాయి సముద్రం 65, అనంతపురం అర్బన్ 56, కనేకల్ 52 మిల్లీమీటర్ల వర్షం పడింది. అనంతపురం రూరల్ 48.6, రాయదుర్గం 42.6 మిల్లీమీటర్ల వర్షం పడింది. రాప్తాడు 38.8, బెలుగుప్ప 33.6, కుందుర్తి, కళ్యాణ్ దుర్గం 22.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో హిందూపురంలో 54.4, నల్ల చెరువులో 54.2, తలుపుల,నల్లమాడ లో 47.4, గాండ్లపెంటలో 46.4, కదిరి, గోరంట్ల లో 45.2, పుట్టపర్తి, కనగానపల్లి లో 42.2 మిల్లీమీటర్ల వర్షం పడింది. బుక్కపట్నంలో 39.6, సి.కే.పల్లిలో 38.8, తనకల్లు 37.8, కొత్తచెరువులో 32.8, రామగిరి, ధర్మవరం లో 32.4, లేపాక్షిలో 27, అమలాపురంలో 25.8, చిలమత్తూరులో 25.8, ఆమడగుడులో 25.2, పెనుగొండలో 24, సోమిందేపల్లి, నంబూల పూలుకుంట లో 21.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

# జూన్ 28న పల్స్ పోలియో

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిది:** జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 ఏళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. పిల్లల ఆగర్యో రక్షణ కోసం తల్లిదండ్రులు సమీప పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి రెండు చుక్కలు వేయించడం. రెండు చుక్కలు పోలియోకు శాశ్వత ముగింపు అని వైద్యశాఖ అభివర్ణించింది.

# తమిళనాడులో ముగ్గురు అదృశ్యం క్రైం బ్రాంచ్ పోలీసుల గాలింపు



అదృశ్యమైన తల్లి, కుమారుడు, మనుమడు(ఫైల్‌ఫోటో)

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త:** తమిళనాడులో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కుమారుడు, మనుమడు అదృశ్యమైన ఘటనపై తమిళనాడు క్రైంబ్రాంచ్ పోలీసులు గాలింపు చేపట్టారు. తమిళనాడులోని వెల్లూరు రేంజ్ క్రైంబ్రాంచ్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాణీపేటజిల్లా, అరక్కోణంరోడ్డు పరిధిలోని సోలింఘర్ గ్రామానికి చెందిన డి.రాజేష్‌కుమార్(39), తనకుమారుడు జస్వంత్ రాజేష్(7), తల్లి డి.లలిత(65)లతో కలిసి 2022 నవంబర్ 11వతేదీ నుండి కనిపించటంలేదని రాజేష్‌కుమార్ భార్య సూర్య(36) వెల్లూరు సిబిసిఐడి పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చేపట్టారు. కుటుంబ కలహాల కారణంగా వీరు అదృశ్యమైనట్లు భావిస్తున్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా భర్త, కుమారుడు, అత్త ఆచూకి తెలియక సూర్య తీవ్ర మనోవేదనకు గురవుతుండగా వీరి ఆచూకి తెలిసిన వారు సిబిసిఐడి సెల్ : 98658 68988లేదా దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాల్సిందిగా

గోదావరి పరీవాహక ప్రాంతాల్లో కాలుష్య నివారణకు

# రూ.100 కోట్ల నిధులు: మంత్రి దుర్గేష్

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరం పర్యటనతో పుష్కర పనుల్లో వేగం పెరిగిందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో కాలుష్య నివారణకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. 10 కోట్ల మంది పుణ్య స్నానాలు చేయడమే లక్ష్యంగా ఏర్పాట్లకు పవన్ ఆదేశించారన్నారు. పిసిబి మెంబర్ సెక్రటరీగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశామన్నారు. పిసిబి నోడల్ ఏజెన్సీగా ఉంటూ కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్ర పేపర్ మిల్లు ద్వారా కాలుష్యం జరిగితే సహించేది లేదని తేల్చి చెప్పారు. పర్యావరణ విధ్వంసం చేసే వారిపై చట్టపరంగా తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. ప్లాస్టిక్, కాలుష్య రహితంగా పుష్కరాల నిర్వహణే లక్ష ్యమని మంత్రి దుర్గేష్ వివరించారు. మురుగునీరు నదుల్లోకి వదిలితే ఎంతటి వారైనా జైలుకు పంపుతామన్నారు. నిరక్ష్యంగా వ్యవహ రిస్తే పరిశ్రమలపై కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు.

# బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్‌గా ఎపి ఎంపిక

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పర్యాటకశాఖకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్‌గా ఏపీ ఎంపికైంది. ప్రతిష్ఠాత్మక మెట్రో ఎక్స్‌పెడి షన్- జీటీఎం టూరిజం అవార్డు 2026కు ఎంపికైంది. దీనికి సంబంధించి జూన్ 4న ఈ సందర్భంగా కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో మంత్రి కందుల దుర్గేష్ అవార్డు తీసుకోనున్నారు. దీన్ని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ చేతులమీదుగా మంత్రి కందులదుర్గేష్ అవార్డు తీసుకోనుండటం విశేషం. దేశంలో ఉత్తమ టూరిజం ప్రమోషన్ స్టేట్ గా రాష్ట్రం ఈ ఏడాదికి ఎంపికైంది. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రికి ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. టూరిజం కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష ్యంగా కూటమి ప్రభుత్వం అన్ని రకాలైన చర్యలను తీసుకుంటుంది.

ఎపి మద్యం కుంభకోణం కేసు

# వాసుదేవరెడ్డిని విచారించిన ఇడి

**విజయవాడ, మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న వాసుదేవరెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఉన్న ఇడి కార్యాలయంలో అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. నాలుగు గంటలకు పైగా విచారణ కొనసాగింది. వైకాపా మద్యం ముఠాతో కలిసి కుట్రకు రూప కల్పన అమలులో ఆయన ప్రధాన పాత్ర పోషించారని ఇప్పటికే సిట్ తేల్చిన విషయం తెలిసిందే. 2019 కంటే ముందువరకూ ఆటోమేటెడ్ విధానంలో ఉన్న మద్యం సరఫరా ఆర్డర్ల జారీ వ్యవస్థను విధ్వంసం చేసి, ఆ స్థానంలో మాన్యువల్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా కుంభకోణానికి దారులు తెరిచారని వెల్లడించింది. అయితే నేటితో వాసుదేవ రెడ్డి విచారణ ముగిసే అవకాశం ఉంది.

